ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
12-01-2025
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 121 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



హైదరాబాద్ నగరంలో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెలాఖరులోగా శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్తగా నిర్మించబోయే ఉస్మానియా ఆసుపత్రికి సంబంధించిన ప్రణాళికలపై ముఖ్యమంత్రి తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## ఆధునిక వసతులతో
# ఆసుపత్రి నిర్మాణం

జయభేరి, హైదరాబాద్ :

గోషామహల్ పోలీస్ స్టేడియంలో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వీలైనంత త్వరగా వైద్యఆరోగ్య శాఖకు బదిలీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్‌లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు వివరించిన మ్యాప్‌లలో ముఖ్యమంత్రి పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని చెప్పారు. ముఖ్యంగా రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెలాఖరులో శంకుస్థాపన చేసేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## కబ్జాకోరులపై
# ఉక్కుపాదం



- ప్రభుత్వ భవనాలు మంచి పనులు చేయాలంటే సర్కార్ భూములే లేకుండా చేశారు
- జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు కాబోతోంది
- వేములవాడ ను ప్రసాద్ స్కీం కింద చేర్చబోతున్నాం
- ఈ ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైన నిధులను కేంద్రం నుండి తెచ్చేందుకు యత్నిస్తా
- గతంలో నన్ను ఏ కార్యక్రమాలకు పిలవలేదు
- ఇప్పుడైనా ప్రజల కోసం కలిసి పనిచేద్దాం అభివృద్ధి సాధిద్దాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- సిరిసిల్ల కలెక్టరేట్ లో దివ్యాంగులకు కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఉపకరణాల పంపిణీ
- సహకరిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కు విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు
- మధ్యతరగతి వ్యక్తులకు అధికారమొస్తే, పేద మధ్య తరగతి ప్రజలకు మేలు
- బండి సంజయ్, నేను, పొన్నం ఆ వర్గానికి చెందిన వాళ్లమే
- రాజన్న ఆలయానికి ప్రసాదం స్కీం కింద ఏటా 50 కోట్లు ఇప్పించండి.
- సీఎస్సార్ నిధులతో అభివృద్ధికి సహకరించండి. నవోదయ ఇప్పించండి.
- కలిసి అభివృద్ధి చేసేందుకు మేం సిద్ధమన్న ఆది శ్రీనివాస్.

...మిగతాది 2 లో

# మంచుకొండల్లో పొంచి ఉన్న ముప్పు

2 లో

...మిగతాది 2 లో



## కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు రైతుబంధు ఉండదు

- స్పష్టం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్, జనవరి 11:

రైతుభరోసా, ఇళ్లు ఇవ్వడంలేదని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. అలాంటివి నమ్మొద్దు అని, వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నవారందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. రైతుభరోసాకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వబోతున్నామన్నారు. తెలంగాణలో జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు అర్హులందరికీ అందిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి ఇళ్ల పటాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడారు. కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు మాత్రమే రైతుబంధు

...మిగతాది 2 లో



## ఢిల్లీ ఎన్నికల్లో ఓబీసీ ఫైట్

జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 11:

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 26 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ అంతకు ముందే రాజధాని ఢిల్లీలో రాజకీయ గందరగోళం నెలకొంది. జాట్ కమ్యూనిటీని కేంద్రంలోని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు.ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. ఈ లేఖలో జాట్ కమ్యూనిటీని కేంద్రం OBC జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది మాత్రమే కాదు ప్రధాని మోడీ 'జాట్ సమాజానికి' ద్రోహం చేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో ఓబీసీ హోదా ఉన్న జాట్లను ఇతర అన్ని కులాలను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని కేజ్రీవాల్ అన్నారు.ఏ కులాన్ని అయినా



OBC జాబితాలో చేర్చే ప్రక్రియ ఏమిటో తెలుసా.. సమాచారం ప్రకారం, ఏదైనా కులాన్ని OBC జాబితాలో చేర్చాలంటే లోక్‌సభ , రాజ్యసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సి ఉంటుంది. ఆ తరువాత బిల్లు చివరకు రాష్ట్రపతికి వెళుతుంది. అక్కడి నుండి, రాష్ట్రపతి

...మిగతాది 2 లో

## కోట్లల్లో కోళ్ల పందేలు

జయభేరి, ఏలూరు, జనవరి 11:

సంక్రాంతి వచ్చిదంటే చాలు.. ఆంధ్రాలో కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. ముఖ్యంగా.. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో ఈ హంగామా పీక్స్‌లో ఉంటుంది. బరిలోని పందెం కోళ్లది గెలుపు కోసం పోరాటమైతే.. పందెం రాయుళ్లది పరువు కోసం ఆరాటం. వేలాది మంది కవ్వింపులు, కేరింతల మధ్య భీకర యుద్ధమే జరుగుతుంది. ఇదంతా.. పరువు ప్రతిష్టలకు, పౌరుష రోషాలకు సంబంధించిన రణం. అంత హీట్ ఉంటుంది కాబట్టే.. ఈ పందెం పుంజుల పందాల ముందు.. గుర్రపు పందాలు కూడా బలాదూర్ అంటారు.అయితే.. కోడి పందాలంటే.. బరిలో రెండు

...మిగతాది 2 లో



## ఆగని సైబర్ దాడులు

జయభేరి, ముంబై, జనవరి 11:

మోసగాళ్లు సాంకేతికతను తమకు అనుకూలంగా మలుచుకుని ప్రజలను మోసం చేసి సొమ్ము దోచుకుంటున్నారు. తాజాగా భారత్‌లో సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడంతో ముంబైకి చెందిన ఓ వృద్ధురాలు రూ.1.5 కోట్లు పోగొట్టుకుంది. దక్షిణ ముంబైకి చెందిన 78 ఏళ్ల వృద్ధురాలు. ముంబై అత్యంత ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ బంధువు. తనపై మనీ ఫ్రాడ్ ఫిర్యాదు అందిందని పేర్కొంటూ మోసానికి పాల్పడ్డాడు. యుఎస్ నుండి తన కుమార్తెకు ఆహారం పంపడానికి ఒక వృద్ధ మహిళ కొరియర్ సర్వీస్‌ను ఉపయోగించడంతో స్కామ్ చేశారు. వృద్ధురాలు కొరియర్

...మిగతాది 2 లో

ప్రభాత జయభేరి

మొదటిపేజీ తరువాయి

## రైతుబంధు ఉండదు

ఉండదని స్పష్టం చేశారు. ఎవరూ అభద్రతకు లోనుకావద్దని, అన్ని ప్రభుత్వ పథకాలు వస్తాయని స్పష్టం చేశారు. ఈ నెల 26న మరో నాలుగు పథకాలు అమలు చేస్తామని, సంక్రాంతి పండుగ కానుకగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని, గత ప్రభుత్వంలో కట్టకుండా వదిలేసిన ఇళ్లను కూడా నిర్మించి ఇస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయిస్తామని, నాలుగు విడతల్లో రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తామని, ఈ నెల నుంచే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని పొంగులేటి పేర్కొన్నారు.

## ఆగని సైబర్ దాడులు

చేయడానికి ప్రయత్నించగా, మరుసటి రోజు ఆమెను సంప్రదించిన వ్యక్తి తాను కొరియర్ కంపెనీ నుండి మాట్లాడుతున్నానని చెప్పాడు.వృద్ధురాలు అక్రమంగా సరుకులు రవాణా చేస్తుందని మోసగాడు భయపెట్టాడు. అలాగే వృద్ధురాలి పేరిట ఉన్నపార్శిల్‌లో వృద్ధురాలి ఆధార్ కార్డు, గడువు ముగిసిన పాస్‌పోర్టు, క్రెడిట్ కార్డు, 2000 అమెరికన్ డాలర్లు, అక్రమ వస్తువులు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా వృద్ధురాలిపై మరికొన్ని ఆరోపణలు చేశాడుఆ తర్వాత వృద్ధురాలి నుంచి డబ్బులు వసూలు చేయాలనే లక్ష్యంతో మోసగాళ్లు పలు శాఖల ఉన్నతాధికారులను సంప్రదించారు. ఆడియో కాల్‌తో పాటు, ఉన్నతాధికారుల వేషధారణతో వీడియో కాల్ ద్వారా వృద్ధురాలిని సంప్రదించారు. ఆ తర్వాత అరెస్ట్ రిపోర్టుతో సహా పలు పత్రాలను బెదిరించారు. దీంతో భయపడిన వృద్ధురాలు వారి సూచనల మేరకు రూ.1.51 కోట్లను మోసగాళ్లకు పంపించింది. ఇలాంటివి దేశంలో ఎన్నో జరుగుతున్నాయి. మీ బ్యాంకు ఏటీఎం బ్లాక్ అయ్యిందనే, లేక కేవైసీ పేరుతో ఇలా రకరకాల సాకులు చెబుతూ జనాలను నిలువునా దోచుకుంటున్నారు. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు జరుగుతున్నాయి. అందువల్ల, ఎవరైనా మిమ్మల్ని ఈ విధంగా సంప్రదిస్తే, ఏ కారణం బ్యాంక్ ఖాతా వివరాలు, డబ్బు లావాదేవీలు వంటి వివరాలు చెప్పవద్దు. పోలీసులు, ఆదాయపన్ను అధికారులమంటూ కాల్స్ చేసిన స్పందించవద్దు. ముఖ్యంగా బ్యాంకుల పేరుతో ఎవరు కాల్ చేసి వివరాలు అడిగినా ఎట్టి పరిస్థితుల్లో చెప్పవదని పోలీసులు సూచిస్తున్నారు. అలాగే కేవైసీకి సంబంధించి వివరాలు, ఓటీపీలు అస్సలు చెప్పకండి. లేకుంటే తీవ్రంగా మోసపోయే ప్రమాదం ఉంది.

## కబ్జాకోరులపై ఉక్కుపాదం

అవకాశముంటే మిడ్ మానేరు నుండి విజయవాడ కు సీ ప్లేన్ మంజూరు చేయించాలని సంజయ్ కు ఆది వినతి అధికారం ఉంటేనే కలెక్టరేట్ కు వస్తాం. లేకుంటే కలెక్టర్ ను వేధిస్తామని చెప్పే వాళ్లకు బుద్ధి చెబుతాం ఆక్రమించిన స్థలంలో పార్టీ ఆఫీస్ పెడితే చర్యలు తీసుకుంటే తప్పేంటి? దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ. రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను మళ్లీ కోరుతున్నా పేదల భూములను కబ్జాలు చేసినోళ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించనోళ్ల పై ఉక్కుపాదం మోపండి. మీ వెంట నాతోసహా వేల మంది అండగా ఉంటారు. ఈ విషయంలో మీరు ముందుకు పోవాలని కోరుతున్నా. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర యంత్రాంగాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటే, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయాయని, గత బీఆర్ఎస్ పాలకులు, కేసీఆర్ కుటుంబం ధరణి పేరుతో ప్రభుత్వ భూములన్నీ ప్రైవేట్ చేశారని మండిపడ్డారు. అట్లాంటి వారిని ఉపేక్షించొద్దని, బుల్డోజర్లు దించాలని కోరారు.

సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉప కరణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ, స్థానిక మున్సిపల్ ఛైర్మన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే. సమాజంలో అన్ని అవయవాలు ఉన్న మనమే అనేక సమస్యలకు సతమతమవుతున్నాం. ఇగ దివ్యాంగుల ఇబ్బందులు వర్ణణాతీతం. కానీ దివ్యాంగుల మనో నిబ్బరం, ధైర్యం గ్రేట్. మీకు మేం చేయాల్సిందల్లా అండగా ఉండటమే. నీతి నిజాయితీ ఉన్నోళ్లు వారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ వయోశ్రీ యోజన ఆర్.వి వై, పథకాల కింద ఈరోజు 69 లక్షల 54 వేల 911 రూపాయల విలువైన 675 పరికరాలను ఈరోజు 322 మంది దివ్యాంగులకు అందించడం చాలా సంతోషంగా ఉంది. వీటిలో 87 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్స్, 85 సాధారణ ట్రైసైకిల్స్, 126 బిటిఇ, హెయిరింగ్ ఎయిడ్స్, 80 వీల్ చైర్స్, 127 వాకింగ్ స్టిక్స్ తోపాటు వివిధ సహాయక కిట్లు, సీపీ కుర్చీలు, ఇతర ప్రత్యేక పరికరాలు కూడా పంపిణీ చేస్తున్నం. రెండేళ్ల క్రితం ఈ జిల్లాలోనే 1930 మంది దివ్యాంగులకు 2 కోట్ల 33 లక్షల 47 వేల 768 రూపాయల సమ సవిలువైన పరికరాలను పంపిణీ చేసిన విషయం నాకింకా గుర్తుంది. అట్లాగే కరీంనగర్ జిల్లాలో కూడా గతేడాది పెద్ద క్యాంపు నిర్వహించి 750 మందికిపైగా కోట్ల రూపాయల ఖర్చు చేసి పరికరాలు అందించినం. కేవలం నాలుగేళ్లలోనే నా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులు, మహిళలు, వృద్ధుల సంక్షేమం కోసం 100 కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినం. దివ్యాంగుల, వృద్ధుల ఆశ్రమాలకు కేంద్రం పెద్ద ఎత్తున నిదులు మంజూరు చేస్తోంది. రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు పోవాలని భావిస్తున్నా. దారి తప్పుతున్నోళ్లను దారికి తెచ్చేందుకు యత్నిస్తా. నేను 5 ఏళ్లలో ఎన్నడూ కలెక్టరేట్ కు రాలేదు. ఏ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఎందుకంటే గతంలో నన్ను ఏ కార్యక్రమానికి పిలవలేదు. కలెక్టరేట్ కు వెళితే.. వెంటనే బాధ్యులను బదిలీ చేసే వాళ్లు. అందుకే గతంలో ఒక ఎమ్మెల్యే కలిసి ప్రోగ్రాం పెడతామంటే... మ్యూజిక్ ప్రోగాం పెడదామా? అని వ్యంగ్యాస్త్రాలు విసిరా. ఇప్పుడు ఆ పార్టీ నేతలు కలెక్టర్ ను దూషిస్తున్నరు అధికారులను పట్టుకుని తిడుతున్నరు. అటెండర్ నుండి కలెక్టర్ కావాలంటే కష్టపడి చదివి రావాలి కలెక్టర్ ఎమ్మెల్యేలారా బీఆర్ఎస్ ప్రభుత్వం కబ్జా చేసిన స్థలాలు, భవనాలన్నీ స్వాధీన పర్చుకోండి. గతంలో ఎకరాలకు ఎకరాలు కబ్జాలు చేసి దోచుకుంటామంటూ చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేం. పొట్టొడిని పొడుగోడు కొడితే, పొడుగోడిని పోచమ్మ కొడతదనే సంగతి గుర్తుంచుకోవాలి. నేను మళ్లీ కోరుతున్నా పేదల భూములను కబ్జాలు చేసిటోళ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించనోళ్ల పై ఉక్కుపాదం మోపండి. మీ వెంట వేల మంది అండగా ఉంటారు. ఎందుకంటే ప్రభుత్వ భవనాలకు, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా చేశారు. ధరణి పేరుతో భూములన్నీ దోచుకున్నరు. ఒక కుటుంబమే ఎక్కువగా లాభపడ్డది. ప్రభుత్వ భూములన్నీ ప్రైవేట్ పరం చేశారు. ఇకపై అట్లా జరగడానికి వీల్లేదు. సిరిసిల్ల జిల్లాలో నవోదయ స్కూల్ త్వరలో మంజూరు కాబోతోంది. ఆ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినం. గతంలో ప్రసాద్ స్కీం కింద నిధులిస్తాం ప్రతిపాదనలు పంపాలని కోరితే నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మేం ప్రతిపాదనలు పంపిన వెంటనే పంపారు. అతి త్వరలోనే వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతాం. నేను ఎంపీగా, కేంద్ర మంత్రిగా గెలిచానంటే మీరు పెట్టిన భిక్షే. మీరు గెలిపిస్తేనే ఈ స్థాయికి వచ్చిన కలిసి పనిచేస్తా. కేంద్రం నుండి అవసరమైన నిధులన్నీ తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా. నా లక్ష్యం ఒక్కటే నా పార్లమెంట్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి పరికరాలివ్వాలి. వాళ్లను అన్ని విధాలా ఆదుకోవాలి. మనసులో వారికి ఏ బెంగ లేకుండా రోజువారీ జీవితం గడిచేలా చేయాలన్నదే నా సంకల్పం. అందుకే నా పార్లమెంట్ పరిధిలో పరికరాలు అందకుండా ఇంకా ఎవరైనా దివ్యాంగులు మిగిలి ఉంటే వాళ్ల జాబితా కూడా రడీ చేయండి. వాళ్లందరికీ పరికరాలు అందించే ఏర్పాట్లు చేద్దాం. ఈ జిల్లాలో ఇకపై ఏ ఒక్క దివ్యాంగుడి నోటి నుండి నాకు పరికరం అందలేదనే మాట రావొద్దు.

## ఢిల్లీ ఎన్నికల్లో ఓబీసీ ఫైట్

ఆమోదం పొందిన తరువాత ఆ బిల్లును అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. దేశంలో కొత్త చట్టం తీసుకురావాలంటే లోక్‌సభ, రాజ్యసభలో బిల్లును ఆమోదించాల్సిన విధానం. అదేవిధంగా, OBCలో కొత్త కులాన్ని చేర్చడానికి, బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా కొత్త చట్టాన్ని తీసుకురావాలి. ప్రభుత్వం ఏదైనా కులాన్ని OBCలో చేర్చడానికి బిల్లు తీసుకురావాల్సి వస్తే, ముందుగా ఆ విషయంపై సాధారణ ప్రజలు, దాని నిపుణులు, తదితరులు అభిప్రాయాన్ని తీసుకుంటారు. అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత అందులో వచ్చిన సూచనల ఆధారంగా నిపుణుల బృందం ద్వారా ప్రభుత్వం దానిని రూపొందిస్తుంది. ముసాయిదాను రూపొందించిన తర్వాత, దానిని న్యాయ మంత్రిత్వ శాఖకు పంపుతారు. అక్కడ బిల్లు చెల్లుబాటు, చట్టపరమైన అంశాలను పరిశీలిస్తారు. దీని తరువాత బిల్లును మంత్రివర్గానికి పంపుతారు. మంత్రివర్గం ఆమోదించిన తర్వాత, బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెడతారు. దేశంలోని ఉభయ సభలలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దానిని రాష్ట్రపతికి పంపుతారు. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత, బిల్లుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. ఆ తరువాత ఆ కులం OBC జాబితాలో చేర్చబడుతుంది.

# మంచుకొండల్లో పొంచి ఉన్న ముప్పు


**టిబెట్ భూభాగంతో ఉన్న టెక్టోనిక్ ప్లేట్లతో సంఘర్షిస్తున్నాయి. ఇప్పటికే, ఏడాదికి 2 మిల్లీ మీటర్ల చొప్పున భారత భూభాగం కూడా తగ్గుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది, రాబోయే కాలంలో మరింత భయానక భూకంపాలకు కారణమవుతుందా..? హిమాలయాలకు భూకంపం టెన్షన్ పట్టుకుంది. చల్లని వాతావరణాన్ని పంచే హిమాలయాల భూగర్భంలో తీవ్రమైన యుద్ధమే జరుగుతుంది.**



ఖండాలను చీల్చే టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఘర్షణతో.. హిమాలయన్ రీజన్ భయంకరమైన భూకంపాలకు కారణం అవుతోంది. అసలు, ఆ ప్రాంతంలో ఏం జరుగుతోంది..? టెక్టోనిక్ ప్లేట్ల సంఘర్షణతో వచ్చిన టెన్షన్ ఏంటీ..? రీసెంట్‌గా వచ్చిన టిబెట్ భూకంపానికి మించిన డేంజర్ భవిష్యత్తును భయపెడుతోందా..?విశ్వంలోనే అత్యంత అందమైన గ్రహం భూమి అంటారు. భూమిపైన వాతావరణం ఎంత అందంగా ఉంటుందోనని సంబరపడతారు. అయితే, భూమి లోపల ఏం జరుగుతుందో అందరికీ తెలియకపోవచ్చు. ఈ అందం కింద ఎంత విధ్వంస్వం దాగుందో అర్థం కాదు. ఇక, భారతదేశానికి తలమానికైన అద్భుత హిమాలయ ప్రాంతం కింద కూడా ఘోరమైన సంఘర్షణ జరుగుతోందని ఎప్పటి నుండో అధ్యయనాలు చెబుతున్నాయి. హిమాలయన్ రీజన్‌లో రెండు భూ ఫలకాల మధ్య భారీ వత్తిడి పెరుగుతోంది. ఇది, భారత్, టిబెట్ దేశాల్లో దేనినైనా చీల్చడానికి అవకాశం ఉంది. ఈ ఏరియాలో రాబోయే తీవ్రమైన భూకంపాలతో ఒక ప్రాంతం సర్వనాశనమయ్యే ప్రమాదమూ ఉందనేది నిపుణుల అభిప్రాయం. ఇదే ఇప్పుడు భారత్‌ను కూడా భయపెడుతోంది. కొన్నేళ్లుగా హిమాలయన్ ప్రాంతంలో టెక్టోనిక్ ప్లేట్ల మధ్య మార్పులు కనిపిస్తున్నాయి. చాప కింద నీరులా.. ఈ ప్రాంత భూభాగం కింద టెక్టోనిక్ ప్లేట్లు జారిపోతూ ఉన్నాయి. టిబెట్, నేపాల్ సరిహద్దుల్లో భారీ భూకంపం సంభవించింది. జనవరి 7న సంభవించిన ఈ భయానక భూకంపంలో 126 మంది ప్రాణాలు కోల్పోగా.. 188 మంది గాయపడ్డారు. 400 వందల కంటే ఎక్కువ మంది భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. ఇప్పటికీ ఇక్కడ సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇది ఎంత తీవ్రంగా వచ్చిందంటే.. 24 గంటల్లో దాదాపు 20 సార్లు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.1గా నమోదైంది. జనవరి 8న సంభవించిన భూకంప తీవ్రంత 6.58గా నమోదయ్యింది. వరుసగా వచ్చిన ప్రకంపనల్లో 10 సార్లు 6 తీవ్రతతో భూకంపం ఏర్పడింది. భూకంపాలకు ప్రసిద్ధి చెందిన టిబెట్ ప్రాంతంలో గత సంవత్సరం 100 భూకంప సంఘటనలు జరగ్గా అవి కనీసం 3.0 తీవ్రతతో వచ్చినట్లు డేటా వెల్లడిస్తోంది. అయితే, 7 తీవ్రతకు మించిన చాలా తక్కువే అయినప్పటికీ.. 20వ శతాబ్దం ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 7 తీవ్రత దాటిన భూకంప సంఘటనలు 9 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక, ఇప్పుడొచ్చిన భూకంప తీవ్రతకు వెయ్యి కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో భారీ జనసాంద్రత ఉండటం వల్ల వందల మంది నిరాశ్రయులుగా మారాల్సి వచ్చింది. ఈ భూకంప ప్రభావం ఒక్క టిబెట్‌ను మాత్రమే కాకుండా నేపాల్, భారత్‌లలో కూడా కనిపించింది. టిబెట్‌లోని డింగ్రీ కౌంటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత అధికంగా ఉంది. ఈ భూకంపం ధాటికి భవనాలు నేలమట్టం అయ్యాయి. టిబెట్ సరిహద్దుని ఆనుకుని ఉన్న నేపాల్‌లోని 7 జిల్లాల్లో భూకంపం ప్రభావం కనిపించింది. నేపాల్‌టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలోని లబుచె ప్రాంతంలో ఉదయం 6.30 గంటలకు ఈ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కి.మీ లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం ఆరుసార్లు భూకంపం వచ్చినట్టు చెప్పారు., టిబెట్‌లో విధ్వంసం సృష్టించిన ఈ భూకంప కేంద్రం.. నేపాల్‌భూటాన్ సరిహద్దు వైపు ఉన్న ఎవరెస్టు శిఖరానికి కేవలం 80 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. భూకంపానికి కారణమైన కేంద్ర భాగం.. భూ ఉపరితలం నుంచి 10 కి. మీ. లోతులో ఉన్నట్లు భూకంప పరిశీలకులు వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని లాసా రీజియన్ అని పిలుస్తున్నారు. ఇది హిమాలయన్ ప్రాంతంలో భౌగోళికంగా అత్యంత కీలకమైన ప్రదేశంగా ఉంది. ఈ ప్రాంతానికి ఉత్తరం వైపు.. బ్యాంగాంగ్ నుజి యాంగ్ జోన్ ఉండగా.. దక్షిణం వైపు ఇండస్ యార్లింగ్ జాంగ్బో సరిహద్దులు ఉంటాయి. ఇక్కడ భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా దాని ప్రభావం ఈ ప్రాంతంపై పడుతుంది. అందుకే తరచూ ఇక్కడ భూకంపాలు ఏర్పడుతుంటాయి. గత రికార్డులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసాయి. ఇండియన్, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య నిత్యం జరుగుతున్న ఘర్షణలు ఈ భూకంపాలకు కారణం అవుతున్నాయి. అయితే, భవిష్యత్‌లో మరింత ప్రమాదకరమైన భూకంపాలు వచ్చే అవకాశమున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పురాతన ఖండం గోండ్వానాలో ఒక భాగంగా ఉన్న భారత భూభాగం.. 10 కోట్ల సంవత్సరాల క్రితం ఇతర శకలాల నుంచి భారత టెక్టోనిక్ ప్లేట్‌గా విడిపోయింది. ఇది ఉత్తరం వైపు కదులుతూ వచ్చింది. ప్రస్తుతం, భారత ఉపఖండం, దక్షిణ చైనా, పశ్చిమ ఇండోనేషియాలో కొంత భాగం వరకు ఈ ప్లేట్ విస్తరించి ఉంది. ఇది 5 కోట్ల సంవత్సరాల నుంచి యురేషియన్ ప్లేట్‌ను ఢీ కొడుతూ ఉంది. దాని ప్రభావంతోనే హిమాలయ శ్రేణులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం, ఈ టెక్టోనిక్ ప్లేట్.. యురేషియన్ ప్లేట్ వైపు ఏటా 5 సెంటీమీటర్ల మేర కదులుతూ.. దాన్ని ఢీకొంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గతంలో కూడా హిమాలయాల మధ్య భాగాలైన నేపాల్‌లోని ఖాట్మండు, భారతదేశంలోని డెహ్రా డూన్ మధ్య గతంలో పెద్ద భూకంపం సంభవించిందనీ.. భవిష్యత్తులో అలాంటి మరో భూకంపం వస్తుందని శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నారు. అందులోనూ, భారతీయ టెక్టోనిక్ ప్లేట్ హిమాలయాల క్రింద సంవత్సరానికి 1.8 సెంటీమీటర్ల మేర ఒక పెద్ద లోపంతో కదులుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఆసియా వైపు భారతదేశ మొత్తం ప్లేట్ కదలికలో మూడింట ఒక వంతు. అంటే, సంవత్సరానికి 5.4 సెంటీమీటర్లు. ఇక, మిగిలిన ప్లేట్ కదలిక రేటు టిబెట్, మధ్య ఆసియాలోని ఇతర ప్రాంతాల్లో ఉంది.

అయితే, ఈ టెక్టోనిక్ ప్లేట్ల కదలిక ప్రభావంతో భవిష్యత్తులో హిమాలయ ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, నేపాల్ వంటి పలు ప్రాంతాల్లో కూడా తీవ్రమైన భూకంప ప్రభావం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ప్రభావం భారత ఈశాన్య రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతదేశంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. టెక్టోనిక్ ప్లేట్ల నిరంతరం వస్తున్న ఈ మార్పులు... టిబెట్‌తో పాటు భారత భూభాగాన్ని కూడా విడదీస్తూ చివరికి భూమి మధ్యలో ఉన్న మెంటెల్‌లో కలిపేస్తాయనే సిద్ధాంతం కూడా గట్టిగానే వినిపిస్తుంది. హిమాలయ ప్రాంతంలో భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ.. భూమి కింద ఉన్న టెక్టోనిక్ ప్లేట్లు మాత్రం తమ పని తాము చేసుకుపోతున్నాయి. ఏ ఖండాన్ని ఎటు చీల్చుతాయో తెలియకుండా కలవరం పుట్టిస్తున్నాయి. దేని కోసం మనుషులు ఘర్షణ పడుతున్నారో.. అది శాశ్వతం కాదని చెప్పకనే చెబుతున్నాయి.

## కోట్లలో కోళ్ల పందేలు



పుంజులు పోట్లాడటం కాదు. వేల కోట్లు చేతులు మారడం కూడా! ఎస్.. కొబ్బరి తోటల్లో జరిగే ఈ కోళ్ల యుద్ధాన్ని చూసి.. జబ్బలు, తొడలు చరుచుకునే పందెంరాయుళ్లు ఎందరో ఉన్నారు. గల్లా పెట్టెల్లోని.. నోట్ల కట్టలు.. కట్టలు తెంచుకొని బరుల్లోకి వచ్చేస్తాయి. కత్తి కట్టిన కోడి.. అవతలి పుంజును పడగొట్టిన ప్రతిసారీ.. పందెంరాయుళ్ల చేతులు మీసాల్ని మెలేస్తాయి. ప్రతి పందెం రౌండ్‌కి.. నోట్లు వర్షంలా కురుస్తాయి. సంక్రాంతి కోడి పందాలంటే.. పుంజుల పౌరుషాలే కాదు.. చేతులు మారే కోట్ల కట్టలు కూడా! ఓ పందెం దెబ్బకు ఒకరు గరీబుగా మారిపోతే.. మరో పందెంలో.. గరీబే గద్దెనెక్కుతాడు. బరిలో దిగాక కోడి తేడా కొడితే.. జీవితాలే తారుమారైపోతాయి. దెబ్బకు అదృష్ట రేఖ.. దురదృష్టరేఖగా మారిపోతుంది. ఇవన్నీ తెలిసే.. పందెంరాయుళ్లు తొడగట్టి మరీ కొబ్బరితోటల్లోకి వెళ్తారు. తమ పుంజుని బరిలోకి దించుతారు. కొందరైతే.. ఆస్తుల్ని అమ్ముకొని మరీ పందాలు కాస్తారు. మెడలో పులి గోరు చైన్లు, వేళ్ల నిండా ఉంగరాలు, చేతులకు బ్రాస్‌లెట్లతో వచ్చినోళ్లు కూడా.. చివరికి ఒట్టి చేతులతో వెనుదిరుగుతారు. అయినాసరే.. సంక్రాంతి కోడి పందాలకు ఉండే క్రేజే వేరు. ఆంధ్రాలో అదో సంప్రదాయం. అంతకు మించిన సంబరం. అందుకే.. సంక్రాంతి సమయానికి.. అంతా ఊళ్లలో వాలిపోతారు. పందెం బరుల్లో దిగిపోతారు. ఆంధ్రాలో సంక్రాంతి కోడి పందాల్లో పాల్గొనడం.. అంత చిన్న విషయం ఏమీ కాదు. జేబులో వందో వెయ్యో పెట్టుకొని వెళితే.. అక్కడ పందెం కోడి కాదు కదా.. పందాలు చూస్తూ తినేందుకు చికెన్ పకోడీ కూడా రాదు. పందెంలో పుంజుని దించాలంటే.. ఏకంగా డబ్బు సంచులే తీసుకెళ్లాలి. బరుల్ని ఏర్పాటు చేసే చోటుని బట్టి.. పందెం బీటు మారుతుంటుంది. ఒక్కో కోడి పందెం 5 వేల నుంచి మొదలై.. 5 లక్షలు, 10 లక్షల దాకా ఉంటుంది. కేవలం.. ఆంధ్రా వాళ్లే కాదు.. హైదరాబాద్, చెన్నై నుంచి కూడా పందెం రాయుళ్లు డబ్బు సంచులతో వచ్చి మరీ బరుల్లో తొడగొడతారు. వాళ్లకు తగ్గట్లుగా.. అదృష్టం కలిసొచ్చి.. వాళ్ల పుంజు కూడా బరిలో తొడగొడితే.. మరో 2, 3 డబ్బు సంచులతో ఊరెళ్తారు. లేకపోతే.. తెచ్చింది కూడా పోగొట్టుకొని.. వట్టి చేతులతో వెనుదిరుగుతారు. కొన్నాళ్ల క్రితం వరకు.. ఏపీలో కోడి పందాలంటే.. వేలు, లక్షల్లోనే జరిగేవి. కానీ.. ఇప్పుడు లక్షల్లో పందెం కాయడం కామనైపోయింది. కొన్ని చోట్ల.. అరుదైన పుంజులపై కోటి రూపాయల పందెం కూడా నడుస్తోంది. ఈ స్థాయిలో పందాలు నిర్వహిస్తున్నారు కాబట్టే.. వేల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయ్. ఇదంతా.. జస్ట్ వారం గ్యాప్‌లోనే. సాధారణంగానే.. గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలపై దాదాపు 3 వేల కోట్లకు పైనే చేతులు మారతాయనే లెక్కలున్నాయ్. ఈసారి.. ఆ బెట్టింగ్‌లు 6 వేల కోట్ల దాకా వెళ్లొచ్చనే అంచనాలున్నాయి. కొన్ని క్షణాల్లోనే తేలిపోయే కోడి పందాల కోసం.. కోట్లు తగలేయడమేంటి? వేల కోట్ల పందాలు కాయడమేంటనే వాదనలు వినిపిస్తుండొచ్చు. కానీ.. అక్కడ సీన్ మరోలా ఉంటుంది. కోడి పందాల్లో పాల్గొనడం దగ్గర్నుంచి.. పందెంలో పుంజుని గెలిపించుకోవడం దాకా.. ప్రతి సీన్ ప్రతిష్ఠాత్మకమే. అందుకే.. లక్షలు, కోట్లలోకి వెళ్లిపోతాయ్ పందాలు. చివరికి.. విదేశాల్లో సెటిలైనోళ్లు కూడా సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చి పందాలు కాస్తుంటారంటే.. పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేవలం కొన్ని నిమిషాల్లోనే.. లక్షలు ఆవిరైపోతున్నా అస్సలు తగ్గరు. బ్యాంక్ బ్యాలెన్స్ ఖాళీ అయ్యే దాకా.. బరి నుంచి కదలరు. ఇప్పటికే.. ఏపీలో కోళ్ల పందాల కోసం భారీ స్థాయిలో బరులు సిద్ధమైపోయాయి. పందెం కోళ్లు కూడా సంక్రాంతి సమరానికి సై అంటే సై అంటున్నాయి. వేల కోట్ల రూపాయలు.. చేతులు మారేందుకు రెడీగా ఉన్నాయి. ఈసారి ఒక్కో జిల్లాలో కనీసం 600 కోట్లకు పైనే పందాలు జరుగుతాయనే అంచనాలున్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే.. ఈసారి కోడి పందాలు జోరుగా సాగే అవకాశం ఉందంటున్నారు. సంక్రాంతికి వారం ముందు నుంచే.. కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో కోడి పందాల హీట్ పీక్‌కు చేరుతుంది. వందల కోట్ల రూపాయలు చేతులు మారేది కూడా ఈ 3 రోజుల్లోనే. పండగ రోజుల్లో.. ఒక్కో బరి దగ్గర ఏర్పాట్లకే దాదాపుగా 30 లక్షల దాకా ఖర్చవుతుంది. అంటే.. అక్కడ ఏ స్థాయిలో పందాలు నిర్వహిస్తారో లెక్కేసుకోవచ్చు. ఈ ఖర్చుని కూడా పందెం రాయుళ్ల నుంచే వసూలు చేస్తారు నిర్వాహకులు. ఒక్కో పందెం నుంచి పది పర్సెంట్ కమీషన్ తీసుకుంటారు. అంటే.. 10 లక్షల పందెం కాస్తే.. లక్ష రూపాయలు బరి నిర్వాహకులకు ఇచ్చేయాల్సిందే. కేవలం.. కోడి పందాలు మాత్రమే కాదు.. ఈ బరుల చుట్టూ గుండాట, పేకాట, మట్కా లాంటి జూదాలు కూడా నడుస్తుంటాయి. అక్కడే.. పందెం రాయుళ్లకు కావాల్సిన ఫుడ్, ఆల్కహాల్‌తో పాటు కావాల్సినవన్నీ దొరికేస్తాయి. ఇవన్నీ నిర్వహించుకునేందుకు.. మొత్తంగా 20 లక్షల నుంచి కోటి దాకా వసూలు చేస్తారనే టాక్ ఉంది. ఇక్కడ.. బరి నిర్వాహకుల్ని కాదని.. ఎవరూ ఏమీ చేయలేరు. అందుకే.. వేరే ఆప్షన్ లేకుండా వారు అడిగినంత ఇచ్చేస్తారు. పందెంరాయుళ్లలో వీఐపీలు, సెలబ్రిటీలు కూడా ఉంటారు. కోడి పందాలు జోరుగా నడిచే జిల్లాల్లో వాళ్లు మకాం వేస్తారు. వీరి కోసం.. ప్రత్యేకంగా పెద్ద బరులు నిర్వహిస్తారు. అక్కడ ఫుడ్, అకామిడేషన్ అంతా వేరే లెవెల్లో ఉంటుంది. అందులోకి.. ఎవరిని పడితే వాళ్లకు ఎంట్రీ ఉండదు. కేవలం వీఐపీలు, వీవీఐపీలకు మాత్రమే అక్కడకు వెళ్లేందుకు.. కోడి పందాలు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ కోళ్ల పందాల క్రేజ్.. తెలంగాణకు కూడా పాకింది. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లి.. బరుల్లోకి దిగుతున్నారు. కొందరు.. హైదరాబాద్ చుట్టుపక్కల పందెం కోళ్లని పెంచి.. వాటిని కోనసీమకు తీసుకెళ్లి.. పందాలు వేస్తున్నారు. అక్కడ స్థానికంగా ఉండే వారి పేర్ల మీద.. తమ పుంజుల్ని దించుతున్నారు కొందరు బడా బాబులు. బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఓ ట్రాన్స్‌లోకి వెళ్లిపోతారు. ఆ సమయంలో.. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెం రాయుళ్లు వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు. ఇప్పుడంటే.. డబ్బులు పెట్టి కోళ్లపై పందాలు కాస్తున్నారు గానీ.. వందల ఏళ్ల క్రితం ఇదంతా కేవలం వినోదానికి మాత్రమే అన్నట్లుగా ఉండేది. అయితే.. చరిత్రలో కోళ్ల పందాలనే యుద్ధాలుగా భావించేవారు. పల్నాడు, బొబ్బిలి, విజయనగర రాజుల మధ్య కూడా కోడి పందాలు ప్రతిష్ఠాత్మకంగా సాగాయి. అప్పట్లో.. పందెం కోడి ఓడితే.. పరువు పోయినట్లు ఫీలయ్యేవాళ్లు. బరిలో పుంజు మెడ తెగి పడితే.. తమ తల కొట్టేసినట్లు భావించేవాళ్లు. అలా.. ఈ కోడి పందాలు.. ఏపీలో సంప్రదాయంగా మారిపోయాయి. అయితే.. వాళ్లు వినోదం కోసం, మనుషులతో చేసే యుద్ధాలను నివారించేందుకు మొదలుపెట్టిన ట్రెండ్.. ఇప్పుడు జూదంగా మారిపోయింది. నిజానికి.. ఏపీలో కోడి పందాల వెనుక పెద్ద ఆర్థిక వ్యవస్థే నడుస్తుంది. కోళ్ల పెంపకం నుంచి మొదలుకొని వాటికి ట్రైనింగ్, ఫుడ్, బరుల ఏర్పాటు.. ఇలా ఈ పందాల చుట్టూ జరిగే వ్యాపారం అంతా కలిపి.. వేల కోట్లు దాటుతోంది. కేవలం.. ఆంధ్రా ప్రజలే కాదు.. ఎక్కడెక్కడి నుంచో వచ్చే వాళ్లతో పందెం బరులన్నీ సందడి సందడిగా మారతాయి. హోటల్ రూమ్స్ కూడా కొన్ని నెలల ముందు నుంచే బుక్ అయిపోతాయి. కోడి పందాల బరుల చుట్టూ.. జాతర వాతావరణం ఉంటుంది. ఈ ప్రదేశాల్లో ఫుడ్ బిజినెస్‌కు కూడా ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఇలా.. ఆంధ్రాలో ఒక్క సంక్రాంతి సీజన్‌లోనే.. కోళ్ల పందాల రూపంలో వేల కోట్ల రూపాయలు చేతులు మారిపోతాయి.

# క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షోలో పాల్గొన్న కుడా ఛైర్మన్ ఇనగాల

**జయభేరి, హన్మకొండ, జనవరి 11:**

హనుమకొండ పిజెఆర్ గార్డెన్స్ లో క్రెడాయ్ వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షో 3వ ఎడిషన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధా రాణి లతో కలిసి పాల్గొన్న వరంగల్ కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ సందర్భంగా క్రెడాయ్ రాష్ట్ర, వరంగల్ అధ్యక్షులు ప్రేమ సాగర్ రెడ్డి, తిరుపతి రెడ్డిలు సాదరంగా ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం బ్రోచర్ రిలీజ్ చేశారు.

కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. క్రెడాయ్ వరంగల్ ట్రైసిటీలో అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లతో సహా ఉత్తమమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను ఒకే పైకప్పు క్రింద ప్రదర్శించడానికి క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షో 2025ని నిర్వహించిందని, రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్యూచరిస్టిక్ హబ్‌గా, అభివృద్ధికి కేంద్రంగా వెలుగొందుతున్న చారిత్రక నగరం వరంగల్ అని. ఈ నగరం ఇటీవల యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీగా గుర్తించబడిందని ఈ సందర్భంగా తెలియ చేశారు.



వేగవంతమైన అభివృద్ధి, పరివర్తన కోసం 13 స్మార్ట్ సిటీలలో వరంగల్ కూడా ఒకటని ఇలాంటి కార్యక్రమాలు త్వరితగతిన అభివృద్ధికి దోహదపడతాయని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్రెడాయ్ వైస్ ప్రెసిడెంట్స్ ఎన్. అమరెందర్ రెడ్డి, ఎస్.అమరలింగేశ్వరరావు, ఎం.రవీందర్ రెడ్డి, వరంగల్ సెక్రెటరీ జె. మనోహర్, జాయింట్ సెక్రటరీలు రాజేందర్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, ఈసీ మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ మండల్ దుద్దెనపల్లిగ్రామంలో దళిత ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆ గ్రామ కమిటీ సభ్యులు విగ్రహ ఆవిష్కరణ చేసుకున్నారు. గ్రామంలోని మాజీ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి గ్రామ ప్రజలు అందరూ ఈ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనడం జరిగింది. ఈ కమిటీ సభ్యులు కొమ్ముల రాజు కండెకర్నాకర్ మొలుగూరి మొండయ్య, బోరగళ్ళ సంజీవు, కొమ్ముల కొమురెల్లి మొలుగూరి పెద్ద జంపయ్య, ములుగురు కొమురయ్య, బోర గళ్ళ మధు, విగ్రహ ఆవిష్కరణ చేసినారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టినందుకు గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షుడును సన్మానించిన మారేపల్లి




**గుండ్లపోచంపల్లి :**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కుండ భానుచందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సుధాకర్, ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కష్టపడే వారికి అవకాశం కల్పిస్తుందని, ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు తప్పకుండా అవకాశం వస్తుందని మారేపల్లి సుధాకర్ అన్నారు, భానుచందర్ ఎంతో కష్టపడి పార్టీలో అంచలంచలుగా ఎదుగుతున్నందుకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ లోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని కూడా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు కుండ భానుచందర్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు అవకాశం కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి క్రితం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలకు నాయకులందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కుండ భానుచందర్ తెలిపారు. తప్పకుండా ప్రతి గ్రామ గ్రామాన్నికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలుసుకొని ఏదైనా సమస్యలు ఉంటే, పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని కుండ భానుచందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను గుండ్లపోచంపల్లి మున్సిపల్ లో ప్రతి ఒక్కరికి వివరిస్తూ, పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సుధాకర్, గుండె ఎల్లయ్య, నిరుడి వీరేష్ ముదిరాజ్, శ్రావణ్, జీవన్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు రోల్ మోడల్

**జయభేరి, హైదరాబాద్ :**

**■ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా... సుసంపన్నంగా విరాజిల్లవలసిన మన దేశం బ్రిటిష్ వారి కబంద హస్తాల్లో నలిగిపోతున్న రోజులవి, భారతీయులంతా నిరాశ నిస్పృహల చీకట్లలో బ్రతుకున్న కాలమది. అదిగో అలాంటి సమయంలో సూర్యుడు సరికొత్త రూపంలో కలకత్తా లో ఉదయించాడు. భయమంటే తెలియని కళ్ళు, తేజస్సుతో నిండిపోయిన మొఖం , గంభీరమైన గొంతు, బలిష్టమైన శరీరం, దేశ భక్తికి నిలువెత్తు రూపం ఆయనే స్వామి వివేకానంద కుల, మత, జాతి, లింగ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శం ఆయన. ఇండియాలోని యువతకు రోల్ మోడల్.**




హిందూ ధర్మ గొప్పతనం,విశిష్టతలను జగద్విదితం చేసిన స్వామి వివేకానంద. విషవలయపు పాశ్చాత్య సంస్కృతి పెచ్చరిల్లుతున్న కాలంలో హిందూ ధర్మ ఉత్కృష్టత, జీవన విధానం, జగత్కళ్యాణం కోసం భారతీయ సనాతన సంస్కృతి ఆవశ్యకత, జగద్గురువుగా భారతదేశ స్థానములను విశ్వవ్యాప్తం చేసిన మహనీయులు స్వామి వివేకానంద. మీ జీవితంలో సవాళ్లను స్వీకరించండి. గెలుపోటముల ద్వారా మార్గనిర్దేశనం చేయవచ్చు అంటూ యువతకు స్ఫూర్తి రగిలించిన స్వామి వివేకానంద జయంతి. పది మంది మంచి కోసం ఒకసారి తలవంచినా తప్పలేదు కానీ ఒకరి మెప్పు కోసం మీ వ్యక్తిత్వాన్ని మాత్రం తాకట్టు పెట్టకండి..ధైర్యం మన ఆయుధం అయినప్పుడు లక్ష్యం చిన్నదయి విజయం మనకు భానిస అవుతుంది .. ఒకానోక సమయంలో ఈ ప్రపంచాన్ని సైతం ఓడించాడానికి సిద్దంగా ఉండాలి అంతటి ధైర్యం మనలో ఉండాలి.. ప్రపంచంలో ఏ మహా పురుషుడి జీవితాన్నయినా, ఆయన సాధించిన విజయాలనైనా అర్థం చేసుకోవాలంటే ఆ మహా పురుషుడు జన్మించే నాటికి ఆ దేశంలో ఉన్న పరిస్థితులను మనం అవగాహన చేసుకోవాలి. అప్పుడే ఆ మహాపురుషుడు అప్పటి పరిస్థితులను చక్కదిద్దేందుకు చేసిన ప్రయత్నాలను మనం అవగతం చేసుకోగలం. మన దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఒక మహాపురుషుల పరంపర జన్మించింది. వారంతా ఒక్కో విషయంలో ఒక్కో పరివర్తన తీసుకొనివచ్చేందుకు తమ జీవితాలను సమర్పించారు. ఆధ్యాత్మిక ప్రాధాన్యత అనేది వివేకానంద బోధనల యొక్క ప్రధాన అంశం, దీని ద్వారా మానవులు తమ జీవితంలోని ప్రతి రంగంలో విజయం సాధించగలరు. అయినప్పటికీ, అతను ప్రజలను, ముఖ్యంగా యువతను, హేతువును ఎప్పటికీ విడిచిపెట్టవద్దని కోరాడు. బదులుగా, అతను తన తత్వశాస్త్రం, ఆలోచనలు, జీవిత పనిని కారణం యొక్క ఆవరణలో ఉంచాడు. అతను ప్రతిపాదించిన మూడు జ్ఞాన సాధనాలు ప్రవృత్తులు, కారణం మరియు ప్రేరణ.



**వ్యాసకర్త: ఆలేటి రమేష్**
**99487 98982**

చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో హిందూ మతానికి ప్రాతినిధ్యం వహించిన వివేకానంద జీవితం అద్భుతమైన మలుపు తిరిగింది. "అమెరికా సోదరీమణులు మరియు సోదరులు" అని సభను ఉద్దేశించి ప్రసంగించిన అతని విద్యుద్దీకరణ ప్రసంగం భారతదేశం యొక్క గొప్ప ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. అతను ప్రతి వ్యక్తిలో సహనం, అంగీకారం మరియు ఆధ్యాత్మిక సాక్షాత్కారానికి గల సంభావ్యత యొక్క హిందూ మతం యొక్క సార్వత్రిక సందేశాన్ని ప్రదర్శిస్తూ వాగ్ధాటి, దృఢ నిశ్చయంతో మాట్లాడాడు. యువత సమాజానికి చేస్తున్న కృషిని గుర్తుచేసే రోజు. ఈ రోజు యువతను పట్టుదలతో ప్రోత్సహించడం మరియు జీవితంలో గొప్ప లక్ష్యాలను సాధించడం కోసం కూడా ఉద్దేశించబడింది. దేశంలోని యువత మంచి కోసం తమను తాము అంకితం చేసుకుంటే దేశం తప్పకుండా అభివృద్ధి చెందుతుంది. ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం', 'లేవండి.. మేల్కోండి.. గమ్యం చేరేవరకు విశ్రమించకండి' వంటి వివేకానంద సూక్తులు ఇప్పటికీ ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. నేడు ఆయన జయంతి సందర్భంగా భారతీయులు ఆయన్ను మరోసారి స్మరించుకుంటున్నారు.

# ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు

**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్క్ తెలంగాణ క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఘనంగా ముత్యాలముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు అందించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. శనివారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్క్ తెలంగాణ క్రీడా ప్రాంగణంలో పోచారం మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. మొదటి బహుమతి శిరీష రూ. 2000, రెండవ బహుమతి భవానీ రూ. 1500, మూడవ బహుమతి శైలజ రూ. 1000, నాలుగవ బహుమతి మేఘనకు అందజేశారు. అనంతరం పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, నర్రి దానలక్ష్మి కషయ్య, చింతల రాజశేఖర్, సింగి రెడ్డి సాయి రెడ్డి, అకిటి శైలజ బల్ రెడ్డి, నల్ల వెల్లి లక్ష్మి శేఖర్ ముదిరాజ్, బెజ్జంకీ హరిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, అబ్బవతినీ సరిత, మోటుపల్లి పోచమ్మ, సుర్వి సుధ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, బద్దం మమతా రెడ్డి, నాయకులు అబ్బవతిని నరసింహా, రాజేశ్వర్ రెడ్డి, KM రెడ్డి, నల్ల వెల్లి మురళి, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఉప్పల్ ఎమ్మెల్యే బండారిని కలిసిన నూతన కార్యవర్గం

**జయభేరి, కాప్రా :**

చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ నూతన కార్యవర్గం డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు మహేష్ గౌడ్, అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పద్మిని, కార్యదర్శి జగ్గ రాజు, కోశాధికారి ఇందిరా ఆనంద్ గౌడ్, బిక్షపతి, సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని P & T కాలనీలో టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ అమర్ సింగ్ హాజరై పోటీలను ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు, టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలు మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. టీచర్స్ అసోసియేషన్ కృషిని ప్రశంసించారు. ఈ ముగ్గుల పోటీల్లో పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల రంగులు, డిజైన్లతో ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. న్యాయ నిర్ణేతలు పోటీలలో విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు.

## ఫిజికల్ డైరెక్టర్ వాసును సస్పెండ్ చేయాలి



**జయభేరి, కొండపాక, జనవరి 10 :**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ స్కూల్లో జరిగిన సంఘటన జిల్లావ్యాప్తంగా మార్మవుతున్న క్రమంలో పిడి ఫిజికల్ డైరెక్టర్ వాసు విద్యార్థులకు గేమ్స్ నేర్పించాల్సింది పోయి వారికి శిక్షణ నేర్పించాల్సింది పోయి స్టడీ అవర్స్ కు లేట్ అయినందుకు సొయ్యి లేకుండా మానవత్వం లేకుండా రాక్షసుల ప్రవర్తించి దాదాపు 30 మంది విద్యార్థులను గోడ్లను బాదినట్టుగా విద్యార్థులను చితిక బాదాడు దీనిపై గురుకులాల పై అధికారులు చర్యలు తీసుకోవాలని TRGPA సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జాలిగామ నరసింగరావు గారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మరి ఏ గురుకులాల్లో జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కోరడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షుడు ఏలేశ్వరం రవీందర్ ,ప్రధాన కార్యదర్శి బత్తుల దయాకర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కోలేపాక భవానీ, గౌరవ అధ్యక్షులు తాడెం దశరథం, సోషల్ మీడియా కార్యదర్శి చిట్యాల ఎల్లం, మల్లేశం తదితరులు పాల్గొని ఈ విషయంపై చర్చించడం జరిగింది

## రోడ్డు నిర్మాణం కోసం వినతిపత్రం అందజేతా



**జయభేరి, జగదేవపూర్, జనవరి 11:**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో రెండు కిలోమీటర్లు బిటి రోడ్డు నిర్మాణం కోసం గ్రామస్తులంతా కలసి వినతి పత్రం తీసుకొని జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లింగాల కనకయ్య, నర్ర రాములు, మాదాపూర్ గ్రామ స్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నరేష్, గువ్వ నర్సింలు, గువ్వ ప్రభాకర్, లింగాల పెద్దిరాజు, లింగాల లచ్చయ్య, లింగాల చంద్రయ్య, లింగాల నరసింహులు, బొంత్త రమేష్,నర్రా రమేష్, లింగాల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి

- రైల్వే జెఎసి
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

**జయభేరి, హన్మకొండ, జనవరి 11:**



శనివారం తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో మన భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి 59వ వర్ధంతిని పురస్కరించుకుని కాజీపేట రైల్వే క్వార్టర్స్ కూడలియందు గల లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విచ్చేసి శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రసంగిస్తూ మన భారతదేశానికి రెండవ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని నిస్వార్థానికి, నిజాయితీకి ఆయనే పెట్టిన పేరని, దేశానికి సరిహద్దులలో దేశ రక్షణ కోసం కాపులాగా ఉండే జవాన్ ఎంత ముఖ్యమో ఈ దేశ ప్రజల ఆకలి తీర్చడానికి అహర్నిశలు రైతు ఎండనక వాననక శ్రమించి అన్నదాతగా నిలబడుతున్నాడు అందరికి ఆకలి తీరుస్తున్నాడు, కాబట్టి ఈ దేశానికి జవాన్, రైతు దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళని జై జవాన్...! జై కిసాన్...!! అనే నినాదంతో జవాన్లను రైతులను ప్రోత్సహించారని ఈ దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఒక సొంత ఇల్లు కూడా నిర్మాణం చేసుకోలేదని అలాంటి నిజాయితీపరుడి గురించి ఈరోజు యువతకు ఈ సమాజానికి తెలియాలని ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.
రైల్వే జేఏసీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు ప్రసంగిస్తూ.. మన దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారతదేశ ప్రథమ రైల్వే శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు శాస్త్రి తల్లికి శాస్త్రి ఈ విదంగా చెప్పారు నాకు రైల్వే ఉద్యోగం వచ్చిందని చెప్పారు, కొంతకాలం తర్వాత అలహాబాదులో రైల్వే కార్మికులతో కార్మిక సభ ఏర్పాట్లు జరుగుతుండగా ముఖ్య అతిథిగా రైల్వే మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి అక్కడికి రావాల్సి ఉండగా దానికి ముందుగానే శాస్త్రి తల్లి అట్టి సభకు విచ్చేసి అక్కడ ఉన్న రైల్వే ఉద్యోగులను మందలించి మాట్లాడుతూ మా కుమారుడు కూడా రైల్వే ఉద్యోగిగా ఇక్కడే పనిచేస్తున్నారు మీలో కనిపించడం లేదు ఒకసారి పిలుస్తారా అని ఆమె అక్కడున్న రైల్వే ఉద్యోగులను అడగగా అక్కడున్న రైల్వే ఉద్యోగులు, అమ్మ మీరు ఎవరు? మీ కుమారుడి పేరు ఏంటి? అని అడగడంతో శాస్త్రి తల్లి బాబు మా అబ్బాయి పేరు లాల్ బహదూర్ శాస్త్రి ఇక్కడే రైల్వే ఉద్యోగిగా పని చేస్తున్నాడు అని చెప్పారు అని చెప్పడంతో ఆవాక్కైనా రైల్వే ఉద్యోగులు ఈమెకు వారి కుమారుడు రైల్వే మంత్రి అని తెలిసి కూడా కావాలనే ఈ విధంగా మాట్లాడుతుందేమో అనుకుని కొంతసేపటి తరువాత ఆ కార్యక్రమానికి విచ్చేసినటువంటి లాల్ బహదూర్ శాస్త్రి దగ్గరికి ఆమెను తోడుకొని వెళ్లి సార్ ఈమే మీ తల్లి అని చెప్పారు. మీరు రైల్వే ఉద్యోగం చేస్తున్నారు అని మాకు చెప్పారు. నిజంగా ఈమే మీ తల్లి గారేనా అని రైల్వే కార్మికులు అడుగగా శాస్త్రి వాళ్ళ అమ్మను దగ్గరికి తీసుకుని అమ్మ నువ్వు ఇక్కడికి ఎందుకు వచ్చావు రైల్వే కార్మికుల సభ కదా మీ వయసుకు మీ శరీరం సహకరించదు ఇక్కడ ఈ సభ ముగించేసరికి చాలా సమయం పడుతుంది కాబట్టి క్షేమంగా ఇంటికి వెళ్ళమని ఇంటికి పంపించి తదనంతరం ఆయన ప్రసంగంలో నిజంగా ఆమె మా తల్లిగారే మా తల్లికి నేను రైల్వేమంత్రిని అని ఆమెకు చెప్పలేదు అలా చెప్పి ఉంటే మా బంధువులు, మా గ్రామస్తులు, ఆ సహచరులు, రైల్వే శాఖలో ఉద్యోగాల కోసం కానీ ఇతరాత్రా పనుల కోసం గానీ మా అమ్మ వద్దకు వచ్చి మీ అబ్బాయికి చెప్పి ఈ పని ఆ పని చేయించగలరు అని అడిగితే ఒకవేళ మా అమ్మ ఈ పని చేసి పెట్టమని అడిగినప్పుడు తల్లి మాట తీసేయకుండా నేను ఆ పని చేసి పెడితే నేను నిజాయితీగా ఈ శాఖను చేపట్టడం లేదని నా అంతరాత్మ నన్ను ఎప్పుడు ప్రశ్నిస్తుందని అందుకే మా అమ్మకి నేను రైల్వే మంత్రిని అని చెప్పలేదని ఆ సభలో ఈ విధంగా శాస్త్రి చెప్పడం వారి నిలువెత్తు నిజాయితీకి నిదర్శనమని నర్సింగరావు కొనియాడారు. తదనంతరం అక్కడికి విచ్చేసిన వారందరూ శాస్త్రి విగ్రహముందు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్... జోహార్... లాల్ బహదూర్ శాస్త్రి కి జోహార్...! అమర్ రహే... అమర్ రహే... లాల్ బహదూర్ శాస్త్రి అమర్ రహే...!! అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ అధ్యక్షత వహించగా వందన సమర్పణ గుర్రపు సుధాకర్ రావు చేయగా ఈ కార్యక్రమంలో రైల్వే జేఏసీ బృందం రమేష్, ఏప్నేజర్, జి.భాస్కర్, రవీందర్, సాయిరాజ్, మాధవరావు, ప్రవీణ్, నవీన్, కరుణాకర చారి, నాగపురి రాజయ్య, ఎం.సురేష్ కుమార్, సదాశివరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సరదాకు వెళ్లి.. ప్రాణాలు పాయే...
# పండగ వేల ప్రాణాలు కోల్పోయే

- కొండపోచమ్మ ప్రాజెక్ట్ లో పడి ఐదు మంది యువకులు మృతి
- మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి
- రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి
- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, జనవరి 11 :**



సిద్దిపేట జిల్లా మర్కుక్,ములుగు మండల సమీపంలో ఉన్న కొండపోచమ్మ సాగర్ లో శనివారం రోజున హైదరాబాదు లోని ముషీరాబాద్ కు చెందిన ఏడు మంది యువకులు కొమురవెల్లి కి వెళ్లి దర్శనం చేసుకొని,తిరిగి హైదరాబాదుకు వెళ్లే దారిలో కొండపోచమ్మ ప్రాజెక్టు ఉండడంతో అక్కడికి వెళ్లి పోటోలు తీసుకుంటూ ప్రాజెక్ట్ లో కాలు జారి పడి ఐదు





గురు యువకులు చనిపోయారు. ఐదు మంది ఒకేసారి మృతి చెందడం పట్ల గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి,రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,నాయకులు ఎలక్షన్ రెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పండుగ వేళ బిడ్డల్ని కోల్పోయి బాధలో ఉన్న కుటుంబ సభ్యులను వారు పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా ఉండేందుకు జలాశయాల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకునే విధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వారు అన్నారు.మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారు తెలిపారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొండపోచమ్మ ప్రాజెక్ట్ చుట్టూ సీసీ కెమెరాలు,లైట్స్ ఉండేవని,ప్రాజెక్ట్ లోపల పెట్రోలింగ్ చేయడానికి ఒక ప్రత్యేక టీమ్ ఉండేదని,ఇపుడు ఉన్న ప్రభుత్వం కనీసం కొండపోచమ్మ ప్రాజెక్ట్ ను పట్టించుకోవడం లేదని అన్నారు.మరణించిన ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు అందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేషం గౌడ్,మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్,మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేతల దాడి పట్ల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఫైర్

**జయభేరి, దేవరకొండ :**

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడుల విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్నది. యదా రాజ తథా ప్రజా అన్నట్లుంది కాంగ్రెస్ పార్టీ తీరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నరు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే మీకు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా? బీఆర్ఎస్ పార్టీపైన గోబెల్స్ ప్రచారం చేసే అవకాశం ఉండేదా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో, ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడి నెలకొన్నది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు పునరావృతమవుతే చూస్తూ ఊరుకునేది లేదు. తగిన రీతిలో బుద్ధి చెబుతం.

# మైనంపల్లి సేవా సమితి ఆర్గనైజర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

- ఎంఎస్ఎస్ఓ నాయకులు బుర్రుజ్జి కింది ప్రశాంత్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, జనవరి 11 :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ స్థానిక ఐఓసి దగ్గర్లో గల మైదానంలో మైనంపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని మైనంపల్లి సేవా సమితి ఆర్గనైజర్ ఎం ఎస్ ఎస్ ఓ నాయకులు బుర్రుజ్జి కింది ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడంతో దీనికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ చిట్కల్ మైపాల్ రెడ్డి హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంటుకు సిద్దిపేట జిల్లా నుండి 30 జట్టులు పోటీలో పాల్గొంటున్నారు నాలుగు రోజులుగా జరుగుతాయి అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. క్రికెట్ అంటే క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీర దృఢత్వం కలుగుతుందని యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి ,మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, పీసీసీ మైనార్టీ కార్యదర్శి ఇక్బాల్, గజ్వేల్ టౌన్ సేవల అధ్యక్షులు సయ్యద్ బాబా, NSUI రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ, సిద్దిపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, మన్నే కృపానందం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జగదేపూర్ మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గుప్తా, గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని తిరుపతి, నాయిని వెంకటేష్, గజ్వేల్ మైనార్టీ నాయకులు జానీ, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్, క్యాసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కప్ప భాస్కర్, కొండల్ రెడ్డి ,ప్రేమ్ కుమార్, జాలిగామ మాజీ ఆంజనేయులు గౌడ్, భూషణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, కన్న యాదవ్, నరసింహులు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక

- చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు వెళ్తాం



**జయభేరి, బచ్చన్నపేట, జనవరి 11:**

వీరనారి చాకలి ఐలమ్మ రజక సంఘం పట్టణ అధ్యక్షులుగా మినలాపురం చెన్నయ్య ఉపాధ్యక్షుడుగా పెల్లిమెల్లి సురేష్ బాబు ఏకగ్రీవం. చాకలి ఐలమ్మ పోరాట పటిమతో మండల కేంద్రంలో రజక సంఘం నూతన కమిటీని నలభై మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం నియామకం జరిగింది అధ్యక్షులుగా మిన్నలపురం చెన్నయ్య, ఉపాధ్యక్షులు పెల్లిమెల్లి సురేష్ బాబును ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే బచ్చన్నపేట మండలం రజక సంఘం గత 50 సంవత్సరాల నుండి మంచి పేరు ప్రఖ్యాతలతో ముందుకు కొనసాగుతుంది అని పేర్కొన్నారు. తమపై ఉంచిన నమ్మకాన్ని సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. దేవరకొండ మల్లేష్, మిన్నలపురం సిద్ధులు,దేవరకొండ లింగయ్య ,ప్రధాన కార్యదర్శిలు గా దేవరకొండ శ్రీనివాస్, పోచంపల్లివెంకటేష్,కోశాధికారి మిల్లపురంరాజు, సలహాదారులు.పోచంపల్లి రమేష్ బాబు,పోచంపల్లి శ్రీనివాస్(బొంబాయి), దేవరకొండబలరాం, యూత్ ప్రెసిడెంట్ పెల్లిమెల్లి భరత్, రజక సంఘం గౌరవ అధ్యక్షులుగా, కమిటీ సమన్వయకర్త మినలాపురం సిద్ధులును ఎన్నుకున్నారు.కార్యక్రమంలో మినలాపురం కనకయ్య, పోచంపల్లి అంజయ్య, మినులాపురం శ్రీధర్, దేవరకొండ మల్లేష్, పెనుబల్లివెంకటయ్య, మినలాపురం రవి, మినలాపురం సాయిలు, మినలాపురం శ్రీహరి,మిన్నలపూర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల

**జయభేరి, పరవాడ :**

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నాయుడుపాలెం పంచాయతీలో వెంకటపతి పాలెం, హస్తినాపురం, దండి నాయుడు గారు ఊరులలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టారు. వీరితోపాటు పంచాయతీరాజ్ అధికారులు డిఈ, జెఈ , నియోజవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ గొర్లె రామానాయుడు , ఎంపీటీసీ సభ్యులు కుంద్రపు శ్రీరామమూర్తి, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి సీతారామయ్య, కుంద్రాపు మధు, మండల పార్టీ అధ్యక్షులు చిన్న, మాజీ ఎంపీపీ మాసరపు అప్పలనాయుడు ,మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధరావు, బొద్దపు శ్రీనివాసరావు, పైలా మహాలక్ష్మి నాయుడు, పైలా అప్పలనాయుడు, పైలా శంకర్రావు,సన్యాసి నాయుడు, పరవాడ మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో మహిళలకు బహుమతులు



**జయభేరి, దేవరకొండ :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణములో ముగ్గుల పోటీలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిస్టిక్ 104A గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమాళ్ల కృష్ణ, డిస్టిక్ ట్రెజరర్ శబరినాథ్ విచ్చేసి ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు ముగ్గు పోటీలో పాల్గొన్న20 మంది మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను శ్రీ సాయి లేడీస్ కార్నర్ కుంచకూరి లక్ష్మణ్ అనురాధ సహకారముతో బహుమతులు మొదటి బహుమతి లెండల వీణ, రెండవ బహుమతి వీరమల్ల ఉమాదేవి, మూడవ బహుమతి ఎం శ్రీదేవిలకు అందచేసినారు. ఈ కార్యక్రమంలో IPC బెలీదే మాధవి డిస్టిక్ ఇంచార్జ్ కొండూరు శోభన్ బాబు రీజన్ చైర్మన్ బచ్చు సతీష్, రీజన్ సెక్రెటరీ నీల సంజీవ్ కుమార్, REC ఆలంపల్లి పద్మ, ZC నీలా బిక్షమయ్య, ZC గందె మహేష్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదేళ్ల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు, కోశాధికారి ఇడుకుల పుల్లయ్య, వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు తొనుకునూరి విజయ, వాసవి వనితా క్లబ్ గ్రేటర్ దేవరకొండ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహాలక్ష్మి, కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ, కోశాధికారి శీల చంద్రకళ వాసవి మహిళలు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ ASPకి శుభాకాంక్షలు

- బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ కు నూతన ఎ ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన పి మౌనిక IPS ని బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రమావత్ రమేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి ఆంగ్ల నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ వెనుకబడిన గిరిజన ప్రాంతానికి ఒక ఐపీఎస్ ఆఫీసర్ ఏఎస్పీగా రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ది శెట్టి సత్యం, బోడ యాదయ్య, తరి గోవర్ధన్, మూడవత్ జగ్రు నాయక్, గంటేల ఆంజనేయులు, అటికేశ్వరం దయాకర్, రవి నాయక్, శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## నీరుపెద కుటుంబానికి పెళ్లికి ఆర్థిక సహాయం

- దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణం 3వ వార్డు కీ చెందిన BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ చిన్ననాటి మిత్రులలో ఒకరు మాహమ్మద్ జానీ వారి కూతురి వివాహానికి తమ వంతు సహాయంగా ఒక తులం బంగారానికి సరిపడ ఆర్థిక సహాయం మిత్రులతో కలిసి తన నివాసం హైద్రాబాద్ లో అందించడం జరిగింది.




## ఆ నొప్పులు సరదాగా ఉంటాయి..!

టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.





## సినిమాలు చూడడం మాత్రం ఆపారు

సౌత్ వాళ్లు తిండి అయినా మానేస్తారు కానీ సినిమాలు చూడడం మానరు

'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.

## సంక్రాంతికి 'జైలర్ 2' స్పెషల్ గ్లింప్స్..?

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్ 2. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. జైలర్ 2 ప్రోమోను పొంగల్ కానుకగా విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన షూట్‌ని కూడా డిసెంబర్‌లోనే మేకర్స్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com